రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఎంపికైన స్కూల్, కళాశాల విద్యార్థుల దృశ్యం

పుల్కల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడి యంలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 19 ఫూట్ బాల్ (సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్) పోటీలలో మండలంలోని టిఎస్ మోడల పాఠశాల, కళాశాల విద్యార్థులు ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. విద్యార్థులు మానస (బైపిసి ద్వితీయ సంవత్సరం), శ్వేత (సీఈసి మొదటి సంవత్సరం), సింధుజ (సీఈసి మొదటి సంవత్సరం) విద్యార్థినులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని స్కూల్ ప్రిన్సిపల్ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను, అందుకు సహకరించిన పిడి మన్సూర్ ఆహ్మద్‌లను ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

తుక్కుగూడ సభను జయవంతం చేద్దాం

మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

పాపన్నపేట, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: ఈ నెల 17వ తారీఖున హైద్రాబాద్‌లోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాల్సిన అవసరం ప్రతి పార్టీ కార్యకర్తలపై ఉందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అధినేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొనే సభలో బిఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాల పాలనలో ప్రజలకు చేసిన మోసం, ద్రోహంపై వివరించనున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తే పథకాలపై ప్రజలకు వివరిస్తారన్నారు. కాంగ్రెస్ భారీ బహిరంగ సభకు రాష్ట్రంలోని ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని శశిధర్‌రెడ్డి సూచించారు.

పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ప్రశాంతంగా ముగిసిన టెట్

జిల్లా కలెక్టర్ రాజర్షిషా

మెదక్ అర్బన్, సెప్టెంబర్15 ప్రభాతవార్త: ఉపాధ్యాయ అర్హత పరీక్ష-2023 (టెట్) ప్రశాంత వాతావరణంలో ముగిసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని డిగ్రీ కళాశాల, గురుకుల పాటశాలల్లో నిర్వహించిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాజర్షిషా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం పేపర్-1 పరీక్షను 21 సెంటర్లలో 5031 అభ్యర్థులకు గాను 4386 (87%), మధ్యాహ్నం పేపర్-2 పరీక్షకు 16 సెంటర్లలో 3368 అభ్యర్థులకు గాను 3145 (93.4%) హాజరైనట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో అసరమైన ఇన్విజిలేటర్లు, హాల్ సూపరింటిండెంట్‌లు, చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు నియమించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేనరకు టెట్ పరీక్షను జిల్లాలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిశీలనలో జిల్లా కలెక్టర్‌తో పాటు ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, తహశీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లాలో..

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) జిల్లాలో శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో టెట్ పరీక్షణ నిర్వహణ కోసం పేపర్-1కు 36 సెంటర్లు, పేపర్ 2కు 30 సెంటర్లను ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. పేపర్-1 పరీక్షను ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించారు. 8625 అభ్యర్థులకు గానూ 7168 మంది పరీక్ష రాయగా 1457 మంది పరీక్షకు హాజరు కాలేదు. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన పేపర్-2 పరీక్షకు 6817 మందికి గానూ 6311 మంది హాజరు కాగా 506 మంది పరీక్ష రాయలేదు. నిమిషం నిబంధన నేపథ్యంలో ఇద్దరు అభ్యర్థులు ఆలస్యంగా రావడంతో అధికారులు పరీక్షకు అనుమతించలేదు. జిల్లా కేంద్రంలోని నాలుగు పరీక్ష కేంద్రాలను డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు.

తెలంగాణ పోరాటయోధుల శ్రమ వృథా కాదు

సిపిఐ జాతీయకార్యవర్గసభ్యులు చాడ వెంకటరెడ్డి

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు చాడ వెంకటరెడ్డి

హుస్నాబాద్, సెప్టెంబర్15, ప్రభాతవార్త

తెలంగాణ సాయుధపోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగాలు వృధా కావని వారి ఆశయాల కోసం సిపిఐ కార్యకర్తలు మిలిటెంట్ పోరాటాలకు సిద్దం చేసామని సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యులు చాడ వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం నాడు పట్టణంలో తెలంగాణ సాయుధపోరాటవీరుల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి ముందుగా తెలంగాణ పోరులో అసువులు బాసిన అనభేరి, సింగిరెడ్డి అమరుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలో సిపిఐ క్యాడర్ బైక్‌ర్యాలీ నిర్వహించింది, ఈ కార్యక్రమంలో చాడ వెంకటరెడ్డితో పాటు సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, కర్రె బిక్షపతి, గడిపె మల్లేష్, జాగీరు సత్యనారాయణగౌడ్, కొయ్యడ సృజన్‌కుమార్, ఎడ వనేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలంలో మంత్రి హరీష్‌రావు పర్యటన

పుల్కల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: ఈ నెల 16వ తారీఖున మండలానికి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు హాజరవుతున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయకుమార్ పేర్కొన్నారు. సింగూరు ప్రాజెక్టులో చేప పిల్లలను వదలడం, బస్వాపూర్‌లో కేనాల్ బ్రిడ్జికు శంకుస్థాపన, మధ్యాహ్నం 12 గంటలకు బస్వాపూర్ ఏఎస్ గార్డెన్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి, వికలాంగులకు పెంచిన పెన్షన్‌లు అందించడం, మైనార్టీ బంధు అందించే కార్యక్రమాల్లో మంత్రి హరీష్‌రావు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ బిక్షపతి తదితర ప్రముఖులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు హాజరుకావాలని విజయకుమార్ సూచించారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పద్మ

రామాయంపేట, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు రాము శుక్రవారం నాడు మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకోని గ్రామానికి చేరుకున్న మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. తక్షణ సహాయం కింద అంత్యక్రియల కోసం 10వేల రుపాయలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నీంటి పర్యంతమయ్యారు. రాము కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని, అన్ని విధాలుగా ఆదుకుంటామని హామి ఇచ్చారు.

కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

ఎర్రజెండాకు టి.కాంగ్రెస్ బిసి డిక్లరేషన్..!?

-కామ్రేడ్ల పొత్తు అంశం జాతీయ కాంగ్రెస్ దృష్టికి..
-హుస్నాబాద్‌లో కలిసికట్టుగా నేతల ప్రచారం
- ఇరువురు నాయకుల మధ్య సయోధ్య కుదిరేనా!?

హుస్నాబాద్, సెప్టెంబర్ 15, పభాతవార్త

గతంలో హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గస్థానం నుండి పొత్తులు కుదుర్చుకుని కలిసిమెలిసి విజయం సాధించుకున్న సిపిఐ పార్టీకి ప్రస్తుతం అన్ని ఎదురుదెబ్బలే తాకుతున్నాయి. మొన్న తెలంగాణ రాష్ట్రంలోని అధికార బిఆర్ఎస్ తమ అభ్యర్థులను ప్రకటించి వామపక్షాలకు షాక్ ఇవ్వగా కాంగ్రెస్‌పార్టీ పంచన చేరాలని యత్నించిన కామ్రేడ్లకు ఇక్కడ కూడా అదే పరిస్థితి నెలకొంది. ఇటీవల రాజధానిలోని గాంధీభవన్‌లో జరిపిన చర్చల మేరకు వామపక్షాలైన సిపిఐ,సిపిఎం పార్టీలకు చెరో రెండు స్థానాలు ఇస్తామని ఒప్పుకున్న దరిమిలా అందునా హుస్నాబాద్, కొత్తగూడెం స్థానాలను ఎట్టి పరిస్థితిలోనూ ఇవ్వబోమని కాంగ్రెస్‌పార్టీ స్పష్టంగా చెప్పిన మీదట వామ పక్షాల గొంతులో పచ్చివెలక్కాయ పడిన చందంగా మారింది. కాంగ్రెస్ పార్టీలో ప్రధానంగా బిసి డిక్లరేషన్ ప్రకటిస్తూ దీనికి టిపిసిసి మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభా కర్‌గౌడ్‌ను బిసి డిక్లరేషన్‌కమిటీ చైర్మన్‌గా ప్రకటించిన మీ దట పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ అభ్యర్థిగా పోటీకి సైనడంతో ఈ స్థానాన్ని వామపక్షాలకు వదిలేది లేదని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేయడంతో వామపక్షాలు ఏమి చేయాలో తెలియని అయోమయపరిస్థితిలో కొట్టుమిట్టాడు తోంది. ఈ మేరకు సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధిష్ఠానం దృష్టికి ఈ పొత్తుల అంశంతో కూడిన హుస్నాబాద్, కొత్తగూడం స్థానాల గురించి ఏకరవు పెకరువు పెడుతూ ప్రతిపాదనలు పంపినట్లు సిపిఐ శ్రేణులు వెల్లడిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర లో కాంగ్రెస్ పార్టీ బలహీనవర్గా లకు చెందిన అభ్యర్థులను రంగంలో నలుపుతామని ప్రకటిస్తున్న మీదట తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో వామపక్షాలకు సరైన పొత్తులు కుదిరే అవకాశం లేదని వారు భావిస్తూ మదనపడుతున్నట్లు సమాచారం. ఈ మేర కు హుస్నాబాద్‌పై కన్నేసిన పొన్నం ప్రభాకర్ తన నివా సాన్ని సైతం హుస్నాబాద్ పట్టణ కేంద్రానికే మార్చుకోవ డం అందునా తన ఓటర్‌కార్డును సైతం మార్పించుకోవడం తో వామపక్షాలు ఈ హుస్నాబాద్ సీటు గురించి ఆశలు వదులుకోవాల్సిందేననే సంకేతాలను కాంగ్రెస్ పార్టీ ఇస్తోంది. ఇది కాకుండా కాంగ్రెస్ పార్టీలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని టికెట్‌ను ఆశిస్తున్న ఆశావహుల్లో పొన్నం ప్రభాకర్‌తో పాటు మాజీ శాసనసభ్యులు అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలు రంగంలో నిల్చునేందుకు పోటీ పడుతండగా అధిస్ఠానం మాటకు కట్టుబడి తామ పార్టీ కోసం పని చేస్తామని చెబుతున్నప్పటికి ఒకవేళ బిసి కార్డుతో పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు టికెట్‌ను పార్టీ కేటాయించిన పక్షంలో ప్రవీణ్‌రెడ్డి మనస్ఫూర్తిగా సహకరించి పని చేస్తాడా అనే అనుమానాలు స్వంత క్యాడర్ నుండే బలంగా విన్పిస్తున్నాయి. పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు టికెట్‌ను ఇవ్వకుండా ప్రవీణ్‌రెడ్డికి టికెట్‌ను పార్టీ ఇచ్చిన పక్షంలో మాత్రం ప్రభాకర్‌గౌడ్ బిసిల ఓట్లు కాంగ్రెస్ పార్టీకి రాబట్టేందుకు పని చేస్తారని కార్యకర్తలు అంటున్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా పార్టీ కోసం పని చేసేలా ఇరువురు నాయకులను అధిష్ఠా నం ఒప్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి శ్రేణులు

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

బిజెపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 17న విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ విమోచన పోరాటాన్ని సిఎం కెసిఆర్ అవమానిస్తున్నారని ఆరోపించారు. సెప్టెంబర్ 17న విమోచన దినం జరిపితే ఒక వర్గం వారు బాధపడతారని ఇప్పుడు ప్రభుత్వం సమైక్య దినోత్సవం అని పేర్కొనటాన్ని ఆయన తప్పు పట్టారు. తెలంగాణ దినోత్సవం, పాఠశాలల పుస్తకాల్లో విమోచన పోరాటాన్ని పొందుపరచాలని డిమాండ్ చేశారు. సైనికులు మరణించిన స్థలాలను స్మారక చిహ్నాలుగా అభివృద్ధి చేయాలన్నారు. అధికారంలోకి రాక ముందు సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించిన కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత తానేందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, ఉపేందర్‌రావు, నరేష్, మల్లేశం యాదవ్, నర్సింహ్మారెడ్డి, విభీషణ్‌రెడ్డి, గోనె మార్కండేయులు, నరేష్, కనకరాజు, శ్రీనివాస్, కర్ణాకర్, వెంకట్, యాదవ్‌రావు, కృష్ణ, సాయి, కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుకు తెలంగాణ పుట్టినిల్లు

జార్ఖండ్ అధికారుల బృందం

సంక్షేమ పథకాల గురించి తెలుసుకుంటున్న జార్ఖండ్ అధికారులు

మర్కుక్, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త): పలు సంక్షేమ పథకాల అమలుకు తెలంగాణ రాష్ట్రం పుట్టినిల్లుగా మారిందని, ఇక్కడ అమలవుతున్న పథకాలు ఎంతో బాగున్నాయని జార్ఖండ్ డిప్యూటీ కలెక్టర్ల బృందం తెలిపారు. శుక్రవారం మండలకేంద్రం మర్కుక్‌లోని రైతువేదికలో అధికారులతో సమావేశమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వివిధ పథకాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు క్షేత్ర స్థాయిలో అమలుపర్చడం ఎంతో గొప్పగా ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వినూత్న సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టడం, అమలు జరగడం అభినందనీయమన్నారు. ప్రత్యేకంగా రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా, తాగునీరు, సాగునీరు సమస్య తీర్చడానికి మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఉచిత విద్యుత్ కార్యక్రమాలు తీసుకురావడం గొప్ప విషయమన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శమని కొనియాడారు. దేశంలోని ఏ రాష్ట్రంలో అమలుకాని పథకాలు తెలంగాణలో అమలుకావడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాల కోసం జార్ఖండ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అంతకుముందు నోడల్ అధికారి వినోద్‌గౌడ్ ఆధ్వర్యంలో 32 మంది జార్ఖండ్ డిప్యూటీ కలెక్టర్లు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ, ఇతర శాఖల యొక్క పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసరా పెన్షన్స్, పల్లె ప్రగతి, దళితబంధు, బిసిలకు ఆర్థిక సహాయం, ఇతర కార్పోరేషన్ రుణాలు, గృహలక్ష్మి, మిషన్ భగీరథ, ఈజిఎస్ లాంటి కార్యక్రమాల అమలు తీరుపై అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు వైకుంఠధామం, పల్లె ప్రకృతివనం, బృహత్ ప్రకృతివనం, రైతు వేదికలను సందర్శించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్‌డిఓ కౌసల్యాదేవి, ఎంపిడిఓ ప్రవీణ్, ఈసి రాజు, కార్యదర్శి మౌన, ఏపిఎం ఆనంద్, ఏఈఓలు రజినికాంత్, ఈజిఎస్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించి పట్టాలు పంపిణీ చేయాలి

రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జంగారెడ్డి

కొండాపూర్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: భూమస్యలను పరిష్కరించి రైతులకు పట్టా పాసుపుస్తకాలు పంపిణి చేయాలని రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కొండాపూర్‌లో రైతు వేదికలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి రైతు శిక్షణ కార్యక్రమానికి జంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ధరణిని తీసుకువచ్చినా రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు నేటికినీ పరిష్కారం కావడం లేదని విచారం వ్యక్తం చేశారు. మండల కేంద్రంతో పాటు మల్కాపూర్, కుదుబ్సాయిపేట మల్లేపల్లి తదితర గ్రామాల్లో అనేక భూ సమస్యలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాందాపూర్‌లో గత ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ పంపిణి చేసిన పట్ట సర్టిఫికెట్లకు రైతులు కాస్తలో ఉన్నప్పటికి దరణిలో తొలగించడంతో రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షినలు చేయాల్సిన దుస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా నాయకులు యాదవరెడ్డి, శ్రీనివాస్, మల్లారెడ్డి, అశోక్, మొగులయ్య, అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించడం లేదు.. ఆరోపణలు కాదు వాస్తవం

-పార్టీ పరువు కోసమే ఇన్నాళ్లుగా మౌనం
-ప్రజల సమక్షంలో చర్చకు సిద్ధం
- మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్
-మా మధ్య విభేదాలకు తావు లేదు
-మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

అమీన్‌పూర్, సెప్టెంబర్15 ప్రభాతవార్త: హరితహారం కార్యక్రమంలో గురువారం తన వార్డులో జరిగిన కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించడం లేదనే మాటకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని, పనికి రాని ఆరోపణలు చేసే అవసరం నాకు లేదని, నేను మాట్లాడిన ప్రతి మాట వాస్తవమని, పార్టీకి చెడ్డ పేరు రావొద్దనే ఉద్దేశంతో నేటి వరకు ఓపికగా వ్యవహరించానని అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్ తెలిపారు. ఈ విషయంలో ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధమని చెప్పుకొచ్చారు. ఆత్మాభిమానాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం సమంజసం కాదని, మా ఓర్పును చేతకానితనంగా పరిగణలోకి తీసుకోవద్దని, ఎన్నిసార్లు ఇలాంటి పరిణామాలు ఎదరైనా ప్రశ్నించలేదంటే కేవలం పార్టీ ప్రతిష్టకు, ఎమ్మెల్యేం గూడెం మహిపాల్‌రెడ్డి ప్రతిష్టకు భంగం కలగవద్దనే ఉద్దేశమే అని, ఇదే రకంగా వ్యవహరిస్తే మా రీతిలో సమాధానం చెబుతామని తెలిపారు. పదవుల కోసం ఏనాడు ప్రాకులాడలేదని, ఒక కార్యకర్తగా పనిచేయడానికి సిద్ధమని, విలువలు కలిగిన రాజకీయానికి లోబడి ఉంటా నని తెలిపారు. ఇకనైనా మున్సిపల్ పరిధిలో జరిగే కార్యక్రమాలకు ప్రోటోకాల్ పాటిస్తూ నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్‌ను ఉద్దేశించి అన్నారు.

మా మధ్య విభేదాలకు తావులేదు.. చైర్మన్ పాండురంగారెడ్డి

మా మధ్య విభేదాలకు తావులేదని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారరెడ్డి తెలిపారు. గురువారం హరితహారం కార్యనరకమంలో జరిగిన వివాదంపై చైర్మన్‌ను వివరణ కోరగా ఆయన స్పందించారు. మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుండి ఎన్నో అభివృద్ధి కార్యనరకమాలు చేశామని, జరుగుతున్న వందల కార్యక్రమాల్లో ఏదైనా ఒక కార్యక్రమంలో లోటుపాట్లు ఉంటే వైస్ చైర్మన్ పదవిలో ఉన్నటువంటి వ్యక్తి పెద్ద తరహాలో హుందాగా వ్యవహరించాలని చైర్మన్ తెలిపారు. మరోసారి ఇలాంటి సంఘటనలు తలెత్తకుండా జాగ్రత్త పడతామని చెప్పుకొచ్చారు. వ్యక్తిగతంగా ఇరువురి మధ్య ఎటువంటి మనస్పర్థలు లేవని, నేరుగా వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్‌తో మాట్లాడుతానని, సమిష్టిగా మున్సిపల్ అభివృద్ధికి కలిపి పనిచేస్తామని తెలిపారు.

నర్సాపూర్ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గాలి అనిల్ కుమార్?

శివ్వంపేట, సెప్టెంబర్15 ప్రభాతవార్త: రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నర్సాపూర్ నియోజకవర్గం నుండి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా వ్యవహరిస్తున్న గాలి అనిల్ కుమార్‌ను నర్సాపూర్ అసెంబ్లీ స్థానం నుండి అధిష్టాన వర్గం స్థానం కల్పిస్తున్నట్లు పార్టీ శ్రేణుల ద్వారా తెలుస్తుంది. స్థానికేతరుడు అయినప్పటికీ అనేక సంవత్సరాలుగా నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ఏ కార్యక్రమలోనైనా ఆయన కీలకంగా పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. నియోజకవర్గంలో గాలి అనిల్ కుమార్ అంటే ఒక ప్రత్యేకత. దానితో పాటు పార్టీ అభివృద్ధి కోసం ఖర్చుపెట్టడం కూడా కలిసి వస్తుందని కాంగ్రెస్ పార్టీ యోచినట్లు తెలుస్తుంది. గాలి అనిల్ కుమార్‌తో పాటు స్థానికుడైన ఆవుల రాజిరెడ్డి కూడా పార్టీ నుండి టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. చాలా రోజుల నుండి గాలి అనిల్ కుమార్ నర్సాపూర్ నుండి తనకు అవకాశం కల్పించాలని టీపీసీసీ అధినేత రేవంత్‌రెడ్డితో పాటు ముఖ్యులతో మంతనాలు జరుపుతున్నారు. ఎలాగైనా ఈ ఎన్నికల్లో నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని యువ నాయకులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్ సోదరుడు గాలి వెంకట్‌రాజు మీడియాతో మాట్లాడుతూ అన్నారు. అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గాలి అనిల్ కుమార్ పేరునే అధిష్టానం దగ్గర ప్రస్తావిస్తున్నట్లు సమాచారం. ఆయకే బీఫారం కలిసివస్తే గెలిచే అవకాశాలు ఉంటాయని సూచనప్రాయంగా అంటున్నారు. శివ్వంపేట మండలంలో పార్టీ బలంగా ఉందని, అధిష్టాన వర్గం ఏ అభ్యర్థిని రంగంలోకి దించినా వారి గెలుపుకు సైనికులుగా పనిచేస్తామని మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్‌గౌడ్ అంటున్నారు. ఏది ఏమైనానియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి కాంగ్రెస్ పార్టీ గట్టి పోటీ ఇస్తుందనే చెప్పవచ్చు.

పోగొట్టుకున్న డబ్బులను అందజేసిన పోలీసులు

జహీరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: ద్విచక్ర వాహనంపై వెళుతూ పోగొట్టుకున్న 5లక్షల 80వకేల రూపాయలను పోలీసులు తిరిగి బాధితుడికి అందచేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి జహీరాబాద్ పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ బి రాజు ఎస్ఐ కే శ్రీకాంత్‌తో కలిసి వివరించారు. పట్టణంలోని మూస నగర్‌కు చెందిన పంచాయితీ రాజ్ మాజీ ప్రభుత్వ ఉద్యోగి గులాబ్ ఆహ్మద్ ఈ నెల 13వ తారీఖున పట్టణంలోని బ్యాంక్ ఆఫ్ బరోడాలో నగలను బ్యాంకులో తాకట్టు పెట్టి 5లక్షల 80వేల రూపాయలను రుణం తీసుకుని ప్లాస్టిక్ సంచిలో పెట్టుకుని తన ద్విచక్ర వాహనానికి తగిలించుకుని తన నివాసానికి పయనమ య్యాడన్నారు. సుభాష్ గంజ్‌కు వచ్చి బ్యాగును చూసుకునే సరికి సైకిల్‌కు తగిలించిన సంచి కానరాలేదు. డబ్బులు పోయినట్లు నిర్ధారించుకున్న గులాబ్ ఆహ్మద్ విషయాన్ని పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేశారన్నారు. ఫిర్యాదును అందుకున్న ఎస్ఐ శ్రీకాంత్ భవాని మందిరం రోడ్డులోని సిసి కెమెరాలను పరిశీలించగా 13వ తేదీన గులాబ్ ఆహ్మద్ వెళుతున్న దారిలోనే యాక్టివా వాహనంపై డబ్బుల కవర

'స్వచ్ఛతా హై సేవా'ను ప్రారంభిస్తున్న పల్లె జితేందర్‌గౌడ్

'స్వచ్ఛతా హే సేవా" పక్షోత్సవాలు ప్రారంభం

రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబరు 15, ప్రభాతవార్త : అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని నేటి నుండి అక్టోబర్ 2వరకు కొనసాగే 'స్వచ్ఛతా హే సేవా' పక్షోత్సవాల కార్యక్రమాన్ని రామాయంపేట మున్సిపాలిటీలోని 7వ వార్డు పరిధిలోని గొలిపర్తిలో శుక్రవారం మునిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్షంరోజులపాటు పరిశుభ్రత డ్రైవ్‌లు నిర్వహించనున్నామన్నారు. పట్టణంలోని వ్యర్థ ప్రదేశాలను శుభ్రపరుస్తూ, మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్, బహిరంగ ప్రదేశాలలో డస్ట్ బిన్‌ల ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ముఖ్యంగా తడి పొడి చెత్తను వేరు చేసి, ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని, ఇందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి, మేనేజర్ శ్రీనివాస్, కౌన్సిలర్ మల్యాల కవితా కిషన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వేదాంత, వార్డు ఆఫీసర్‌లు శ్రీనివాస్, ఎల్లం, సానిటరీ ఇన్‌స్పెక్టర్ పోచమ్మల శంకర్, మహిళా సంఘ సభ్యులు, సానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి సిద్ధి గణపతి వార్షిక బ్రహ్మోత్సవాలు



వినాయక చవితి వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

వటాన్‌చెరు, సెప్టెంబరు 15, ప్రభాతవార్త : రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన రుద్రారం గణేష్‌గడ్డ శ్రీ సిద్ధి గణపతి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈనెల 18 వ తేది నుండి 28వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, అలంకరణలు, రథోత్సవం, లడ్డు వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయంలో షాపింగ్‌కాంప్లెక్స్, అన్నదాన సత్రాలు నిర్మిస్తున్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నిరకాల ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పాండు, నాయకుల వెంకట్‌రెడ్డి, దశరథరెడ్డి, ఎంపీటీసీ రాజు, మాజీ చైర్మెన్ నరసింహారెడ్డి, ఆలయ ఈవో మోహన్‌రెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎబివిపి రామాయంపేట నూతన కమిటీ ఎన్నిక

రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :

ఏబీవీపీ నూతన నగర కమిటీ

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో నూతన నగర కమిటీని మెదక్ జిల్లా కన్వీనర్ శశికాంత్ నేతృత్వంలో ఎన్నుకోవడం జరిగింది. నగరకార్యదర్శిగా శివ, సంయుక్త కార్యదర్శిగా ప్రణయ్, ఉపాధ్యక్షుడుగా రాకేష్, సాయి, పూజిత, మహిళా కన్వీనర్‌గా భవాని, కో కన్వీనర్‌గా సానియా బేగం, ఎస్ఎఫ్‌డి కన్వీనర్‌గా కార్తిక్, కోకన్వీనర్‌గా అనిల్, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్‌గా సాయి, కోకన్వీనర్‌గా భరత్, హాస్టల్స్ కన్వీనర్‌గా విష్ణు, సోషల్ మీడియా కన్వీనర్‌గా వంశీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శశికాంత్ మాట్లాడుతూ ఏబీవీపీ నిరంతర విద్యారంగ సమస్యలపైన పోరాడుతున్న ఏకైక అతిపెద్ద విద్యార్థి పరిషత్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ప్రశాంత్, మధు, శ్రావణి, నరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ బిఆర్ఎస్ టికెట్ సునీతాలక్ష్మారెడ్డికే ఇవ్వాలి

కొల్చారం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త: నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ టికెట్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డికే ఇవ్వాలని ఆ పార్టీ నేత ముత్యం ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కొల్చారంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన నేత సునీతాలక్ష్మారెడ్డి అని అన్నారు. బిఆర్ఎస్ టికెట్ సునీతా లక్ష్మారెడ్డికే ఇవ్వాలన్నారు. కొల్చారం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, గురుకుల పాఠశాల, ఏడుపాయల బ్రిడ్జి, అప్పాజిపల్లి ప్రత్యేక గ్రామ పంచాయతీ తదితర అభివృద్ధిపనులు చేశారన్నారు. సిఎం కెసిఆర్‌పై విశ్వాసం ఉందని, సునితా లక్ష్మారెడ్డికి నర్సాపూర్ టికెట్ వస్తుందన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది : ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేటలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని ఉపాధ్యాయులకు, అనంగన్‌వాడీ టీచర్లకు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఘనంగా సన్మానించి మెమెంటోలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు మార్గదర్శకులని, వారు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడిచి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళీ పంతులు, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, సర్పంచి సత్యనారాయణ, మండల విద్యాధికారి బుచ్చానాయక్, నోడల్ అధికారి విజయ్‌కుమార్, ఎంపీటీసీ సుభాష్‌గౌడ్, స్వప్న రాజేష్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు రామచంద్రచారి, మారుతి, శంకర్ కుమార్, ఆనంద్, ప్రసన్నలతో పాటు ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మండలానికి చేరిన బతుకమ్మ చీరలు

కొల్చారం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించి ప్రతి ఏటా ప్రభుత్వం తరపున బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుంది. ప్రభుత్వం ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగను పురస్కరించుకొని రాష్ట్రంలోని 18 సంవత్సరాలు నిండిన ఆడబిడ్డలకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుంది. అందులో భాగంగా కొల్చారం మండల వ్యాప్తంగా 21 గ్రామ పంచాయితీలకు పంపిణీ చేయడానికి కొల్చారం మండల కేంద్రానికి బతుకమ్మ చీరలు చేరుకున్నాయి. త్వరలో గ్రామాల్లో అధికారులు వాటిని ఆడపడుచులకు పంపిణీ చేయనున్నారు.

మండలానికి చేరుకుంటున్న బతుకమ్మ చీరలు

నిఘా నీడలో వినాయక నిమజ్జన శోభాయాత్ర

-ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రత
-శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదు
-జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

మెదక్ అర్బన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త: మెదక్ జిల్లా పరిధిలో వినాయకచవితి పండుగ సందర్భంగా వినాయక చవితి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో సంతోషంగా జరుపుకొనుటకు, శాంతి భద్రతలకు సబంధించిన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండుటకు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ వినాయక నిమర్జనం చేసేందుకు గాను క్రేన్ల వినియోగం, సీసీ కెమెరాలు, గత ఈతగాళ్లు నియామకం, విద్యుత్ లైటింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని, నిమర్జన శోభా యాత్రను కమాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షిస్తామన్నారు. వినాయక మండపాల నిర్వాహణకు ముందస్తుగా ఆన్‌లైన్‌లో పోలీస్‌ఈపోర్టల్.టీఎస్‌పోలీస్.జీవోవీ.ఇన్/ఇండెక్స్.హెటీఎం లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని, మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. డీజేలకు ఎట్టిపరిస్థితుల్లో అనుమతి లేదని, శోభాయాత్ర సందర్భంగా జిల్లాలోని అన్ని వైన్ షాప్‌లను మూసివేయించడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని, సమస్యలు సృష్టించే ప్రయత్నం ఎవరు చేసినా, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా, నిబంధనలు అతిక్రమించినా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలి

నర్సాపూర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త: ఈ నెల 17న హైదరాబాద్‌లోని తుక్కుగుడాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే సోనియా గాంధీ విజయభేరి బహిరంగసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ భాస్కర్‌యాదవ్, టిపిసిసి ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన సమీకరణ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో టిపిసిసి నాయకులు ఆంజనేయులుగౌడ్, సోమన్న గారి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్‌యాదవ్, గాలి అనిల్‌కుమార్ మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందన్నారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని చెప్పారు. తుక్కుగుడా విజయభేరి బహిరంగసభకు కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ ఖర్గె హాజరవుతున్నట్లు తెలిపారు. బహిరంగసభలో 5 డిక్లరేషన్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ 5 సూత్రాల పథకం విషయాలను రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో తెలియజేయడం జరుగుతుందన్నారు. తిరగబడదాం తరిమికొడదాం అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ మేరకు నర్సాపూర్ నియోజకవర్గం నుండి 25 వేల మందని తరలిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేషం, బ్లాక్ అధ్యక్షుడు రిజ్వాన్, మాజీ జడ్‌పిటిసీ శ్రీనివాస్‌గుప్త, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్‌గౌడ్,మైనార్టీ అధ్యక్షులు అజక్మత్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఉదయ్ కుమార్, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ రశీద్, నాయకుల రాధాకృష్ణాగౌడ్, శ్రీశైలంయాదవ్, మల్లేష్ యాదవ్, బ్రాహ్మణపల్లి ఆనంద్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భాస్కర్‌యాదవ్, గాలి అనిల్‌కుమార్ తదితరులు

మాట్లాడుతున్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డికి వినతిపత్రం అందజేత

నర్సాపూర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త: ఐదు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ, ఇకనైన సమస్యలను పరిష్కరించే విధంగా చేయాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డికి అంగన్‌వాడీ ఉద్యోగులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. దీనికి సునీతా రెడ్డి స్పందిస్తూ అంగన్‌వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు, అంగన్‌వాడీ సంఘం అధ్యక్షురాలు అన్నపూర్ణ, సుధాకర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పోషన్ అభియాన్ సంబరాలు

పోషన్ అభియాన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఓ వెంకటరాజమ్మ

వర్గల్, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త): వర్గల్ మండలకేంద్రంలోని రైతువేదికలో మండల సెక్టార్‌కు సంబంధించి సిడిపిఓ వెంకటరాజమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం పోషన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, మండల ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాలిగామ అంగన్‌వాడీ కేంద్రంలో ..

గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త): గజ్వేల్ మండల పరిధిలోని జాలిగామ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి దాసరి అమరావతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని, ఎంపిటిసి రాజురెడ్డి, సర్పంచ్ శివయ్య, ఏఎన్ఎం అనిత, అంగన్‌వాడీ టీచర్ సునీత, అనిత, వార్డు మెంబర్ సురేష్, ఆశ వర్కర్స్ లావణ్య, జ్యోతి, అంగన్‌వాడీ హెల్పర్స్ రాజమ్మ, ఐలమ్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పోషణ సంబరాలలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న వాల్దాస్‌మల్లేష్‌గౌడ్

గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేత

నర్సాపూర్, సెప్టెంబర్ 15.ప్రభాతవార్త: నర్సాపూర్ మండల పరిధిలోని జక్కపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న శ్రీపెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ తన వంతు సహాయంగా 50 వేల రూపాయిలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు రమేశ్, సుదర్శన్, నాగేశ్, శ్రీనివాస్, శివ, మురళీ తదితరులు పాల్గొన్నారు.

గణపతి మండపాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలి : ఎస్ఐ

వర్గల్, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త): వర్గల్ మండలంలోని గ్రామాలలో వినాయక చవితి సందర్భంగా గణపతి మండపాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలని గౌరారం ఎస్ఐ ఎన్.విజయభాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటుచేసే గణపతి మండపాలకు సంబంధించి పూర్తి వివరాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, అట్టి దరఖాస్తు పత్రాలను గౌరారం పోలీస్‌స్టేషన్‌లో అందించాలన్నారు. అలాగే మండపాలకు విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ శాఖ నుండి అనుమతి పొందాలన్నారు. ఎటువంటి డిజెలకు అనుమతి లేదని అన్నారు. మండపాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలన్నారు.

పాప్యంతండాలో మంత్రాలు చేస్తున్నారన్న నేపంతో ఇద్దరి యువకులను చెట్టుకు కట్టేసిన దృశ్యం

మంత్రాలు చేస్తున్నారన్న నెపంతో ఇద్దరు యువకులను చెట్టుకు కట్టేసిన గిరిజనులు

నర్సాపూర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త: మంత్రాలు చేస్తున్నారన్న నేపంతో ఇద్దరు యువకులను చెట్టుకు కట్టేసిన సంఘటన నర్సాపూర్ మండలం పెద్ద చింతకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని పాప్యతండాలో శుక్రవారం చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాలు తండా వాసుల కథనం ప్రకారం ఇలా వున్నాయి... పాప్యతండాలో నునావత్ భాస్కర్, కాట్రోత్ భాస్కర్‌లు బంధువు ఇంటికి గురువారం రాత్రి వచ్చారు. రాత్రి 12 గంటల సమయంలో వీరు తండాల్లో తిరగుతుండగా ఇదే తండాకు చెందిన ఒక వ్యక్తి అర్థ రాత్రి సమయంలో ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ మేరకు వారు తండాలోని పలువురి ఇండ్ల ముందు పసుపు, కుంకుమ, నిమ్మకాయలు వేయడంతో తండావాసులు వారిని పట్టుకున్నారు. ఈమేరకు తండా సమీపంలోని ఒక చెట్టుకు వీరిని కట్టివేయడం జరిగింది. తాము ఎలాంటి తప్పు చేయలేదని మా బావ ఇంటికి వచ్చామని వారు తెలిపారు. దీంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను తలండావాసులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వీరిని చెట్టు నుండి విడిపించి పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణచేపడుతన్నట్లు ఎస్ఐ శికుమార్ తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

తూప్రాన్ డిఎస్పీ యాదగిరిరెడ్డి

నర్సాపూర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త: వినాయకచవితి, మిలాద్ ఉన్‌నబీ పండుగలను ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని తూప్రాన్ డిఎస్పీ యాదగిరిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లోని యాదవ సంఘం ఫంక్షన్ హాల్‌లో సిఐ షేక్‌లాల్ మధార్ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి తూప్రాన్ డిఎస్పీ యాదగిరిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా ఆర్డీఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్, ఎంపిడిఓ మార్టిన్ లూథర్, తహసీల్దార్ కమలాద్రి, విద్యుత్ శాఖ ఏడి భాస్కర్‌రెడ్డి, ఫైర్ ఆఫిసర్ స్టేషన్ అమర్‌నాథ్‌గౌడ్, ఎస్ఐ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ యాదగిరిరెడ్డి మాట్లాడుతూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా వినాయకచవితి, మిలాన్‌ఉన్‌నబి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. వినాయక విగ్రహాలను ప్రతిష్టించే ముందు పోలీస్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారుల నుండి అనుమతులు తీసుకోవాలన్నారు. రాత్రి వేళలో వినాయక మండపాల వద్ద నిర్వాహకులు కాపలా ఉండాలన్నారు. అనంతరం సిఐ షేక్ లాల్ మధార్ మాట్లాడుతూ హిందూ ముస్లిం అనే భేదం లేకుండా పండుగలను జరుపుకోవాలన్నారు. ఆన్‌లైన్ ప్రాసెస్‌ను పూర్తిచేయని వారు రెండు రోజుల్లో చేసుకోవాలని కోరారు. డిజేలకు అనుమతిలేదని చెప్పారు. సాధ్యమైనంత వరకు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరప్పగురూజి, పెద్ద రమేశ్‌గౌడ్, వెంకట్‌నాగేందర్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వినాయక ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యాదగిరిరెడ్డి

మాట్లాడుతున్న గ్యారాల మల్లేష్

పటాన్‌చెరువు ఎమ్మెల్యే టికెట్ పునఃపరిశీలించాలి

ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గ్యారాల మల్లేష్

గుమ్మడిదల, సెప్టెంబరు 15, ప్రభాతవార్త : మండల కేంద్రంలో శుక్రవారం ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు గ్యారాల మల్లేష్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ఎస్టీ, ఎస్సీ వర్గాల చెందిన ప్రజలు 80 శాతం ఉన్న బీఆర్ఎస్ తరపున 10 శాతం కూడా వారికి సీట్లు కేటాయించకపోవడంపై ఆవర్గాల నుండి వ్యతిరేక నినాదాలు తీవ్రంగా దెబ్బతిన్నాయనీ కేసీఆర్, కేటీఆర్ పై మండిపడ్డారు. 60 శాతం ఉన్న పటాన్‌చెరువు నియోజకవర్గంలో బీసీలకు రిజర్వుచేసి బీఆర్ఎస్ సీనియర్ నేత చిట్కుల్ సర్పంచ్ నీలం మధుకి పునర్ పరిశీలించి సీటు కేటాయించాలని కోరారు. లేని యెడల పెద్ద ఎత్తున ఎస్సీఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని నియోజకవర్గం వ్యాప్తంగా భారీగా ర్యాలీలు నిరాహా దీక్షలు చేస్తామన్నారు. నీలం మధుకు టికెట్ కేటాయించకపోతే పటాన్‌చెరువులో బీఆర్ఎస్ ఓడిపోవడం ఖాయం అని జోస్యం చెప్పారు. అవసరమైతే స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దింపి నీలం మధును గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు దేవునిచెరువు నర్సింలు, తుడుం శ్రీనివాస్, సుంకరి శంకర్, జింక గోపాల్, బిక్షపతి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది

మర్కుక్, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాములపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షీటీమ్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సిబ్బంది, మర్కుక్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్స్, జూనియర్స్ అనే తేడా లేకుండా ఒకరికొకరు చదువులో సహాయం చేసుకుంటూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు. సెల్‌ఫోన్స్ అవసరం మేరకు ఉపయోగించాలని, సైబర్ నేరాలకు గురికావద్దని, గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే మెస్సేజ్‌లకు స్పందించవద్దని అన్నారు. ఎవరైనా బ్యాంక్ అధికారులమని ఫోన్ చేస్తే బ్యాంక్ అకౌంట్ వివరాలు చెప్పవద్దని ఇంట్లో పెద్దలకు తెలియజేయాలన్నారు. ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్‌లకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, మహిళలు యువతులు ఏమైనా సమస్య ఉంటే షీటీమ్ నెం.8702667434కు సమాచారం ఇవ్వాలన్నారు. అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని, ఈ వయస్సులో ప్రేమ పెళ్ళి అంటూ చెప్పే వారి మాటలు నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, కానిస్టేబుళ్ళు రాజిరెడ్డి, రామచంద్రారెడ్డి, మహేష్, శ్యామల, లావణ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుగుణాకర్‌రావు, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులు జరుపుకోవాలి : ఎస్ఐ

మాట్లాడుతున్న ఎస్ఐ హైమద్

నార్సింగి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త : మండల కేంద్రంలో శుక్రవారం ఎస్ఐ హైమద్ ఆధ్వర్యంలో పలు గ్రామాల వినాయక మండప కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వినాయక నిమజ్జన శోభాయాత్ర ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా జరిపించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని, వినాయక చవితి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని, చదువుకున్న యువకులు పోట్లాడి కేసుల పాలు కావద్దన్నారు. ప్రభుత్వం రానున్న రోజుల్లో ఉద్యోగాలను ఇస్తుందని పేర్కొన్నారు. యువత మంచి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాలేరు యోగి, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాళ్ల సిద్దగౌడ్, యూత్ అధ్యక్షులు బోడ కుమార్, ఉపాధ్యక్షులు వల్లూరి శ్యాంరాజ్, తాండా యూత్ అధ్యక్షులు మహేందర్‌సింగ్ తోపాటు మండలంలోని ఆయ గ్రామాల వినాయక మండపాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు పీస్ కమిటీ సమావేశం : ఎస్ఐ

కొల్చారం, సెప్టెంబర్15 ప్రభాతవార్త: మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించే ఈ పీస్ కమిటీ సమావేశానికి వినాయక మండపాల నిర్వాహకులు, ముస్లిం సోదరులు, ప్రజాప్రతినిధులు, యువకులు హాజరుకావాలని కోరారు. వారికి పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మాన

రాజరాజేశ్వర దేవాలయంలో సతీష్‌కుమార్ గెలవాలంటూ పూజలు

రాబోయే ఎన్నికల్లో సతీష్‌కుమార్ గెలవాలంటూ పూజలు

హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్‌కుమార్ భారీ మెజారిటీతో గెలవాలని ఆ పార్టీ కూచనపల్లి గ్రామ కమిటీ పొట్లపల్లిలోని శ్రీస్వయంభూ రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ మండల ఉపాధ్యక్షుడు గూళ్ల తిరుపతి ఆధ్వర్యంలో కోడెమొక్కులు, ముడుపులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కేసిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉపసర్పంచ్ గూళ్ల మహేష్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గూళ్ల పైడి, మంద సత్యనారాయణ రెడ్డి, అయిలేని గాలిరెడ్డి, కేసిరెడ్డి మాధవరెడ్డి, నీరటి రవి, పోయం శ్రీనివాస్, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

హుస్నాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రిన్సిపాల్ నల్ల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకుని కొనసాగుతూ అనంతరం రాష్ట్రపతి వరకు ఎదిగారన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవాపథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి.కరుణాకర్, కళాశాల ఉపాన్యాసకుల బృందం హాజరయ్యారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు

చేర్యాల, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మంజూరు చేసిన ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రూ.10 లక్షల వ్యయంతో నిర్మించే సిసిరోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపిపి ఉల్లంపల్లి కరుణాకర్, సర్పంచ్ కత్తుల కృష్ణవేణి, ఎంపిటీసిల ఫోరం అధ్యక్షుడు గూడూరు బాలరాజు, ఎంపిటీసీలు శివశంకర్, శ్రీనివాస్‌రెడ్డి, చుక్కారెడ్డి, గ్రామ అధ్యక్షుడు గర్నె పల్లి చంద్రం, టిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు రాజశేఖర్, వార్డు మెంబర్లు మెడబోయిన కుమార్, కిష్టయ్య, కవిత, పంచాయతి కార్యదర్శి పల్లె రజిత పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రసమయికి మద్దతుగా గ్రామస్తుల తీర్మానం

రసమయికి మద్దతుగా తీర్మానం చేస్తున్న దృశ్యం

బెజ్జంకి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు మద్దతు తెలుపుతూ చీలాపూర్‌పల్లి గ్రామస్థులు తీర్మాణం చేశారు. శుక్రవారం సర్పంచ్ ఎరవెల్లి మమత ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వద్ద సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే రసమయికే మద్దతునిస్తామని తెలియజేస్తూ తీర్మానం చేసిన పత్రాన్ని ఎంపిపి లింగాల నిర్మలకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మమత మాట్లాడుతూ తమ గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటుచేసి పూర్వ గ్రామాలకు ధీటుగా అభివృద్ధి చెందేలా ఎమ్మెల్యే కృషి చేశారని తెలిపారు. గ్రామంలో దళిత కుటుంబాలకు దళితబంధు అందించి అండగా నిలిచారని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కుల సంఘాల పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినందులకు

హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీసీ ఉద్యోగులు

మంత్రి హరీష్‌రావును కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న ఆర్టీసీ ఉద్యోగులు

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త: ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ ప్రభుత్వం అసెంబ్లీలో తీసుకున్న నిర్ణయ బిల్లుకు గవర్నర్ అమోదం తెలపడంతో 43,000 మంది ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతగా శుక్రవారం హైదారాబాద్‌లో మంత్రి హరీష్‌రావును కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ఆర్టీసి ఉద్యోగులకు ఎల్లవేళాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో కోపరేటివ్ సొసైటీ పాలకవర్గ సభ్యులు ఎ.రవీందర్, నేషనల్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.డి.మౌలానా, టీఎంయూ రాష్ట్ర కార్యవర్గ నిర్వాహక కార్యదర్శి ఎం.దామోదర్, టిఎంయు మెదక్ రీజియన్ కార్యనిర్వాహక అధ్యక్షుఉల ఎన్.మల్లేశం తదితరులు ఉన్నారు.

పట్టణంలో స్వచ్ఛత హే సేవ

హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త : పట్టణంలో స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్నతో పాటు కౌన్సిలర్లు,సిబ్బంది పాల్గొని చీపుర్లుతో వీధులు ఊడ్చి శుభ్రం చేయడమే కాకుండా రహదారికి ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రపరిచారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు పెరుక భాగ్యరెడ్డి, రత్నమాల, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, అయూబ్‌పాషా, కమిషనర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న ఆకుల రజితవెంకన్న

గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మండల సర్వ సభ్య సమావేశంలో ఎంపిపి స్వరూప నరేందర్‌రెడ్డి

వెల్దుర్తి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుందని, గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దుర్తిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, తహసీల్దార్ తులసీరామ్, ఎంపీడీవో వెంకటలక్ష్మీనర్సమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ తమ నివేదికలను చదివి వినిపించారు. అందుగులపల్లి సర్పంచి భూమయ్య మాట్లాడుతూ సర్పంచి పదవి స్వీకరించి నాలుగేళ్లు గడుస్తున్నా 40 రోజులు కూడా మిషన్ భగీరథ నీళ్లు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని నర్సాపూర్ డివిజన్ మిషన్ భగీరథ డిప్యూటీ ఇంట్రా కిషన్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి వందన మాట్లాడుతూ వనాకాలం సీజన్‌లో 22,601 ఎకరాల్లో వరి పంట, 733 ఎకరాల్లో పత్తి పంట, 25 ఎకరాల్లో మొక్కజొన్న, 20 ఎకరాల్లో కంది పంట, 15 ఎకరాల్లో నూనె గింజలు ఉమ్మడి మండల వ్యాప్తంగా రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. వానాకాలం పంటలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, పీఎం కిసాన్ ఈ కేవైసీ చేసుకోని రైతులు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. వెల్దుర్తి నుండి తూప్రాన్, నర్సాపూర్, మెదక్ వెళ్లే ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని సర్పంచులు, ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకురాగా నర్సాపూర్ ఆర్టీసీ డిపో సీఆర్‌వో పోచయ్య స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. వినాయక మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పకుండా విద్యుత్ శాఖ తీసుకోవడంతో పాటు 530 రూపాయల డీడీ కట్టాలని, ప్రమాదవశాత్తు ఎవరైనా చనిపోతే 5 లక్షల భీమా వస్తుందని, గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఏఈ వెంకటేశ్వరు తెలిపారు. వినాయక ఉత్సవాల్లో డీజేకు అనుమతి లేదని, ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఎస్ఐ మధుసూదన్‌గౌడ్ సూచించారు.

మాట్లాడుతున్న ఎంపిపి స్వరూప నరేందర్‌రెడ్డి

మండపాల నిర్వాహకులు నవరాత్రుల్లో మండపాల వద్ద ఉండి పర్యవేక్షించాలని, ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సీజనల్ వ్యాధులు సోకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరం, జలుబు ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రికి సంప్రదించాలని, నిలువ నీటిని వాడొద్దని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సౌజన్య సూచించారు. పిల్లికొట్టాల్ నుండి వెల్దుర్తి వయా చంది వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 59 కోట్లతో ఎస్టిమేషన్ వేసి ప్రభుత్వానికి పంపించడం జరిగిందని ఆర్‌డబ్ల్యూ ఏఈ మహేష్ తెలిపారు. సర్వసభ్య సమావేశంలో ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



నియామక పత్రం అందుకుంటున్న జయ శ్రీనివాస్

ఎస్సీ సెల్ పటాన్‌చెరు నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్‌గా జయ శ్రీనివాస్

అమీన్‌పూర్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పటాన్‌చెరు నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్‌గా కిష్టారెడ్డిపేట్‌కు చెందిన జయ శ్రీనివాస్‌ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ప్రెసిడెంట్ హనుమంతు యాదగిరి, పటాన్‌చెరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మహేష్ చేతుల మీదుగా గురువారం రామచంద్రాపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జయ శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇవ్వడంతో పార్టీ పట్ల నా బాధ్యత మరింత పెరిగిందని, పార్టీ విధివిధానాలకు కట్టుబడి మండల, జిల్లా నాయకుల సలహాలు, సూచనలతో పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తానని ఆయన చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో నరేష్ యాదవ్, లక్ష్మణ్, సాయిగౌడ్, అనిల్, గిరి, నవీన్, బాబా, శ్రీధర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల మాక్ పోలింగ్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాక్ పోలింగ్ నిర్వహిస్తున్న విద్యార్థులు

పెద్దశంకరంపేట, సెప్టెంబర్15 ప్రభాతవార్త: ఎన్నికలపై అవగాహన కలిగించేందుకు పెద్దశంకరంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని తహసీల్దార్ గ్రేసీబాయి సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థులు ఎన్నికలు ఎలా నిర్వహిస్తారో ఎన్నికల సిబ్బంది.. పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ, పోలింగ్ బూత్, ఎన్నికల ఏజెంట్లు, ఎన్సీసీ విద్యార్థులతో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు నిర్వహించిన మాక్‌పోలింగ్ ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అవినాష్‌రెడ్డి, లెక్చరర్లు అనంతరాజ్, అభిలాష్, రమేష్, ప్రభాకర్, రాజు, శ్రీశైలం, జహీరాబేగం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విజయభేరి సభను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశంగౌడ్

కొల్చారం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త: ఈ నెల 17న సోనియాగాంధీ సభకు కొల్చారం మండలం నుంచి ప్రజలను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ వస్తున్న శుభసందర్భంలో కొల్చారం మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు అందరితో సమన్వయం చేసుకొని సభను విజయవంతం చేయడానికి మండల కాంగ్రెస్ పార్టీ తరపున శాయశక్తులా కృషి చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేపు సెప్టెంబర్ 17 తరువాత పెను మార్పులు చోటు చేసుకుంటాయని, ఈ అధికార పార్టీ బీఆర్ఎస్‌ను, అటు కేంద్రంలోని బీజేపీ పార్టీని ప్రజలు తిరస్కరించే సమయం ఆసన్నమైందని తెలిపారు.

మైనార్టీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తా : ఎండీ ఖలీల్

నూతన అధ్యక్షుడు ఎండీ ఖలీల్

దుబ్బాక, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త: మండలంలోని ఉత్కంఠభరితంగా సాగిన దుబ్బాక మస్జిద్ కమిటీ అధ్యక్ష ఎన్నికలో మొత్తం 229 ఓట్లకు గాను ఎండీ చాంద్‌మియకు 107 ఓట్లు రాగా ఎండీ ఖలీల్‌కు 122 ఓట్లు రాగా ఎండీ ఖలీల్ గెలుపొందారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు ఎండీ ఖలీల్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను రెండవసారి మస్జిద్ కమిటీ అధ్యక్షునిగా గెలిపించిన ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానన్నారు. మైనార్టీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తమన్నారు. కార్యక్రమంలో ముస్లింలు పాల్గొన్నారు.

భద్రత, బందోబస్తుకు గణేష్ విగ్రహ ఆన్‌లైన్ నమోదు విధానం : ఎస్ఐ లక్ష్మారెడ్డి

గుమ్మడిదల, సెప్టెంబరు 15, ప్రభాతవార్త : గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను తప్పకుండా నమోదు చేసుకుని పోలీస్ శాఖకు సహకరించాలని గుమ్మడిదల ఎస్ఐ లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేయనున్న వినాయక మండప నిర్వాహకులు పోలీసు వారికి సహకరించి, పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసినటువంటి కౌంటర్లో వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జ ఉత్సవాలను ఆందరు ఆనందోత్సవాల మధ్య శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు.

ఆడపడుచుల వివాహానికి ఆర్థిక సహాయం

గుమ్మడిదల, సెప్టెంబరు 15, ప్రభాతవార్త : గుమ్మడిదల గ్రామానికి చెందిన స్వామి కోడలు రమ్య, కుంటిరవి కోడలు కీర్తన, కుందుగారి రాంరెడ్డి బాబాయ్ సంజీవరెడ్డి కూతురు భువనేశ్వరి, ముగ్గురు ఆడపడుచుల వివాహం నిమిత్తం తన వంతు సహాయంగా బీఆర్ఎస్ జిల్లా యువనేత, మాజీ ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఏగ్రామంలోనైనా వివాహం జరిగిన తన ఇంటి ఆడబిడ్డగా భావించి నా వంతు సహాయం అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆకుల ఆంజనేయులు, అతినారం రాము, నాయకులు దాసరి ఆంజనేయులుయాదవ్, నంద్యాల రవికాంత్‌రెడ్డి, ఆరోల్ల దత్తాత్రేయ, కవ్వం రవీందర్‌రెడ్డి, కాలకంటి రాజిరెడ్డి, పడమటి రవీందర్‌రెడ్డి, చిమ్మల శ్రీనివాస్‌రెడ్డి, నిమ్మ సంతోష్‌రెడ్డి, కొత్త కృష్ణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

గుమ్మడిదల, సెప్టెంబరు 15, ప్రభాతవార్త : మండల కేంద్రంలో తుడుం యాదమ్మ, జిన్న యాదమ్మ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం ఎన్ఎంఆర్ యువసేన సభ్యుల ద్వారా తెలుసుకున్న చిట్కుల్ సర్పంచ్ నీలం మధు వెంటనే స్పందించి వారి కుటుంబ సభ్యులకు ఒక్కొకరికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందచేశారు.కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దేవునిచెరువు నర్సింలు, తుడుం శ్రీనివాస్, మోసిన్, ఆంజనేయులు, శ్రీకాంత్‌గౌడ్, శ్రీశైలం, రమేష్, ప్రకాశ్, ఇసాక్, ఆంజనేయులు, శంకర్, నర్సయ్య, లింగం, అంజూర్, వీరేష్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మర్కుక్, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త): మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన పైలపు శంకరయ్య అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పలు గ్రామాలలో నిరుపేద కుటుంబాలకు ఏ ఆపద వచ్చినా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఆయనతో పాటు స్థానిక సర్పంచ్ ప్రసన్న సుధాకర్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

తిప్పారంలో ఉచిత వైద్య శిబిరం

కొండపాక, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని తిప్పారంలో శుక్రవారం సర్పంచ్ రాజయ్య, ఉప సర్పంచ్ కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు, వరిబీజం, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్‌గడ్డలు, గర్భసంచికిసంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ల, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యశిబిరాన్ని మెడిసిటి అసుపత్రి మేధ్చల్ సౌజన్యంతో నిర్వహించారు. 30 మందికి ఆపరేషన్ అవసరం ఉండడంతో మెడిసిటి అసుపత్రికి తరలించి ఉచితంగా అపరేషన్లు చేయనున్నారు. వైద్య శిబిరంలో డాకర్టు రఘురామ్, చంద్రశేఖర్, లక్ష్మీచాద్రికా, అఫ్రిన్, నర్స లితిక, మార్కెటింగ్ సుధాకర్, చేరాలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చిట్కుల్ గ్రామంలో గొర్రెల పంపిణీ

పటాన్‌చెరు, సెప్టెంబరు 15, ప్రభాతవార్త : గొల్ల కురుమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మండలపరిధిలోని చిట్కుల్‌లో 11 మంది లబ్దిదారులకు మంజూరైన గొర్రెల యూనిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 శాతం సబ్సిడీతో రెండు లక్షల రూపాయల విలువైన గొర్రెల యూనిట్లు పంపిణీ చేస్తూ...గొల్ల కురుమల జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన మహోన్నత నాయకులు సీఎం కేసీఆర్ అని కొనియాడారు.నియోజకర్గంలో అర్హులైన గొల్ల కురుమలు అందరికీ యూనిట్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ మాధవి నరేందర్‌రెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, గొల్లకురుమ సోదరులు పాల్గొన్నారు.

మృతి చెందిన పాడిగేదెలు

నీటి కుంటలో పడి రెండు గేదెలు మృతి

కొల్చారం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామానికి చెందిన మన్నె శంకరయ్యకు చెందిన రెండు పాడిగేదెలు ప్రమాదశాత్తు నీటికుంటలో పడి మృతి చెందాయి. మృతి చెందిన పాడిగేదెలను జేసీబీ సహాయంతో నీటికుంటలో నుండి బయటకు తీశారు. సుమారు 1 లక్ష 50 వేల రూపాయల విలువగల పాడిగేదెలు మృతి చెందడంతో ఉపాధి కోల్పోయానని శంకరయ్య బోరున విలపించారు. ప్రభుత్వపరంగా శంకరయ్యను ఆదుకోవాలని పలువురు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

దొంగల హల్‌చల్..పలు దేవాలయాల్లో చోరీ

రాయపోల్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :

కొత్తపల్లిలో ఎల్లమ్మ దేవాలయాన్ని పరిశీస్తున్న సిఐ కమలాకర్

మండల పరిధిలోని కొత్తపల్లి ఎల్లమ్మ దేవాయలంలో గురువారం రాత్రి దొంగలు ప్రవేశించి హుండీని పగుల కొట్టి సొమ్మును ఎత్తుకెళ్లారు. అలాగే రాంసాగర్ పెద్దమ్మతల్లి దేవాలయంలోనూ అదే రోజు రాత్రి దొంగలు ప్రవేశించి నగదును ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు రాయపోల్ పోలీసులకు ఫిర్యాదుచేసారు. సంఘటన స్థలాలను తొగుట సిఐ కమలాకర్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి పరిశీ లించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దీక్షలో కూర్చున్న మున్నూరు కాపు సంఘం సభ్యులు

రెవెన్యూ డివిజన్ ఉద్యమంలో అన్ని కుల సంఘాలు కలిసి రావాలి

చేర్యాల, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : చేర్యాల రెవెన్యూ డివిజన్ ఉద్యమంలో అన్ని కుల సంఘాలు కలిసి రావాలని జేఏసి నాయకులు తెలిపారు. శుక్రవారం 5వ రోజు దీక్షలో మున్నూరు కాపు సంఘం చేర్యాల పట్టణ నాయకులు కూర్చోగా జేఏసి చైర్మన్ రామగళ్ల పరమేశ్వర్, కో చైర్మన్ పూర్మ ఆగంరెడ్డి కండువాలు కప్పి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్నురు కాపు సంఘం గ్రామ అధ్యక్షుడు పాల లక్ష్మినారాయణ, మాజీ ఎంపిపి మేడిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు స్పందించి ప్రభుత్వం చేర్యాల రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటయ్యేలా చూడాలన్నారు. లేనిపక్షంలో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ దీక్షలకు మద్దూరు మండల జడ్పీటీసి గిరికొండల్‌రెడ్డి, కౌన్సిలర్ తార యాదగిరి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు తడక లింగమూర్తి, బీఆర్ఎస్ నాయకులు కందుకూరి సిద్దిలింగం, సిపిఐఎం మండల కార్యదర్శి కొంగరి వెంకటమావో, టిడిపి మండల అధ్యక్షుడు కూరారం బాలనర్సయ్య, బిజ్జ రాము, బండి సుదర్శన్, సంఘీభావం తెలిపారు. దీక్షలో మున్నూరు కాపు సంఘం నాయకులు పిల్లి చంద్రం, వెలుగల దుర్గయ్య, ఆవుశర్ల నర్సింహులు, దాసరి నర్సింహులు, ఆవుశర్ల భాస్కర్, దాసరి అనిల్, తాడెం ప్రశాంత్, పిల్లి బాలమల్లు, ఆవుశర్ల కిష్టయ్య, వెలుగల బాల్‌నర్సయ్య, ఖాత నాగరాజు, పిల్లి బాబురావు, అల్లం శ్రీనివాస్, పిల్లి లక్ష్మణ్, కాసుల భాస్కర్, ఆవుశర్ల శివకృష్ణ, వెలుగల సంతోష్, వెలుగల మల్లేశం, తాడెం వెంకటస్వామి, అనంతుల వేణుగోపాల్,బత్తుల ప్రభాకర్, ఉట్లపల్లి మల్లయ్య, ఆవుశర్ల విమల్, లడ్డు శివ,ఆకుల మల్లేశం పాల్గొన్నారు.

ఆసుపత్రి అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన

మాట్లాడుతున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

అల్లాదుర్గం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు గదుల నిర్మాణానికి అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ శంకుస్థాపన చేశారు. శుక్రవారం 16 లక్షల రూపాలయ ఆసుపత్రి అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన, నూతన అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు ఆసుప్రతులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనవైద్యం అందజేస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

డిఇ విశ్వప్రసాద్‌కు సన్మానం

ఇంజనీర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 15

రాజును సన్మానిస్తున్న బిజెపి ఎస్సీ మోర్చా నాయకులుల

రాజును సన్మానించిన బిజెపి మోర్చా నాయకులు

సదాశివపేట, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామాడి రాజును భారతీయ జనతా పార్టీ ఎస్సీ, ఓబిసి మోర్చా నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు ంబదాస్, బిజెవైఎం ధ్యక్షులు అంజి యాదవ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు రమేష్, జిల్లా కార్యదర్శి సారకృష్ణ, జంజిరాల విజయకుమార్‌లు రాజును శాలువాతో సత్కరించి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, సతీష్, గంగయ్య, రమేష్, లక్ష్మణ్, చందాపూర్ గ్రామ ఎస్సీ మోర్చా నాయకులు వీరేందర్, నారాయణ, పాండు పవన్, మధు, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి సహకారం అందిస్తా

సదాశివపేట, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: నియోజకవర్గంలోని కొండాపూర్ మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కుమ్మరి విజయలక్ష్మి ఇంటి నిర్మాణానికి తన వంతు సహాయ సహకాలు అందిస్తానని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామాడి రాజు భరోసా ఇచ్చారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఇల్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, ఆదుకోవాలని కుమ్మరి విజయలక్ష్మి పులిమామిడి రాజు దృష్టికి తేగా వెంటనే స్పందించిన పులిమామిడి రాజు విజయలక్ష్మి నివాసానికి పార్టీ నాయకులతో కలిసి చేరుకుని ఇంటిని పరిశీలించారు. ఇంటి పునర్ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని విజయలక్ష్మికు మాట ఇచ్చారు. కార్యక్రమంలో అనంత సాగర్ ఎంపిటిసి సభ్యులు రేణుక ప్రభాకర్, పిఎంఆర్ యువ సేన గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంతూర్‌లో బిఎస్పి జండా ఆవిష్కరణ

మంతూర్‌లో బిఎస్పీ జండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

పుల్కల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: అందోల్ నియోజకవర్గంలోని గ్రామ గ్రామాలన బహుజన సమాజ్ పార్టీని విస్తరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎ నటరాజ్ పేర్కొన్నారు. మండలంలోని ముద్దయిపేటలో శుక్రవారం బిఎస్పీ జండాను ఆవిష్కరించి పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేవం అనంతరం జిల్లా అధ్యక్షులు ఎ నటరాజ్ మాట్లాడుతూ ఈ నెల 22వ తారీఖున జోగిపేటలో శక్తి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. అందోల్ నియోజకవర్గంపై శాసన సభ ఎన్నికల్లో బిఎస్పి జండా ఎగరడం తథ్యమని జ్యోషం చెప్పారు. సందర్భంగా ముద్దాయిపేట, మంతూర్ గ్రామాల్లో పార్టీ బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి ఈశ్వర్, అందోల్ అసెంబ్లి అధ్యక్షులు పల్లి కుమార్ గౌడ్, పుల్కల్, అందోల్ మండలాల అధ్యక్షులు కృష్ణ, శ్రీనివాస్, చౌటకూరు మండల ప్రధాన కార్యదర్శి గైని కరుణాకర్, సింగూరు నాయకులు యాదగిరి, మమిళా కన్వీనర్ పల్లవి, నాయకులు సుప్రియ, ముద్దాయిపేట గ్రామ అధ్యక్షులు మల్లేశం, మంతూర్ అధ్యక్షులు బేతయ్య పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భవపై ఆశలకు అవగాహన

న్యాల్‌కల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: ఆయుష్మాన్ భవ కార్యక్రమం నిర్వాహణపై ఆశా వర్కర్లకు శుక్రవారం అవగాహన కల్పించారు. మండలంలోని మిర్జాపూర్(బి) గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి పరిధిలోని ఆశా వర్కర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమానికి టిట్ హెచ్ఈ ఎన్ జయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ఆశావర్కర్లకు కార్యక్రమం నిర్వహించే తీరుపై అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం విజయవంతానికి ఆశావర్కర్లు అంకిత భావంతో సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో మిర్జాపూర్(బి) పిహెచ్‌సి డాక్టర్ నృపెన్ చక్రవర్తి, పిహెచ్ఎన్ యం శామల, ఎంపిహెచ్ఈఓ మల్కాపురం మల్లికార్జున్, ఎంపిహెచ్ఎస్ శివకుమారి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి

రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నాగల్‌గిద్ద, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: రైతులు రైతు సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు సాగు చేస్తున్న పంటల దిగుబడికి పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను క్రమ పద్ధతిలో పాటిస్తూ అధిక దిగుబులు పొందాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను రైతులు, నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జీవన్‌రాథోడ్, ఆత్మ కమిటి డైరెక్టర్ నాగిశెట్టి, సర్పంచ్‌లు సురేఖ రాజు, నాయకులు ప్రహ్లాద్, సునీల్ పాటిల్, హన్మంత్, బాబు, కేంద్రం నిర్వాహకులు రమేష్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

డచ్ గ్రీన్‌హౌస్ డెల్టాతో చేతులు కలిపిన లెమన్ చిల్లీ ఫార్మ్స్

పర్యావరణ అనుకూల హైడ్రోపోనిక్ వ్యవసాయ పద్ధతులను అవలంభించడంలో ట్రైల్‌బ్లేజర్‌గా ఉద్భవించిన లెమన్ చిల్లీ ఫామ్స్ డచ్ గ్రీన్ హౌస్ డెల్టా కొప్పెర్ట్ వాన్ డెర్ హోవెన్ హార్టికల్చర్ ప్రాజెక్ట్స్ హూగెన్‌డోర్న్ మెటోర్ సిస్టమ్స్ లూమి ఫోర్టె ఫ్రైవా బ్రూక్‌మాన్ లాజిస్టిక్స్ రిడర్ డిరూయిటర్ (బేయర్) మరియుడచ్ ప్రభుత్వ మద్దతు అందిస్తున్న విస్కార్ సహాఎన్ ఎల్ హర్థిరోడ్డు2ఇండియా క్లస్టర్‌తో భాగస్వామ్యం చేసుకున్నట్లు వెల్లడించింది.

గౌలిదొడ్డిలో గ్లామ్ స్టూడియో ప్రారంభం

ప్రముఖ సెలూన్ బ్రాండ్ అయినగ్లామ్ స్టూడియోస్ హైదరాబాద్‌లోని గౌలిదొడ్డిలో తన కొత్త సెలూన్‌ను ప్రారంభించింది. తమబ్రాండ్ ఇప్పటికే దేశంలో 250కి పైగా సెలూన్‌లను కలిగి ఉందని పేర్కొంది. రాబోయే మూడు ఏళ్లలో ప్రపంచ వ్యాప్తంగా సెలూన్‌లను అతిపెద్ద బ్రాండ్‌గా అవతరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. హైఎండ్ అత్యాధునిక సెలూన్ పరికరాలు ఫిక్చర్‌లను కలిగి ఉన్న తన సెలూన్ వినియోగదారుల డబ్బుకు ఉత్తమమైన విలువను అందిస్తుందని సెలూన్ ఫ్రాంచైజీ యాజమాని కృష్ణకిషోర్ పేర్కొన్నారు.

సిఎం కెసిఆర్ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించండి

ప్రతిపక్ష పార్టీలకు ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పిలుపు

గజ్వేల్, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త): గజ్వేల్ నియోజకవర్గం నుండి మూడోసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ నేతృత్వంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటుచేసిన పాలకవర్గ సమావేశంలో మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ గత రెండు దఫాలుగా గజ్వేల్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించి అన్ని రంగాలలో గజ్వేల్ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్ళిన చరిత్ర కెసిఆర్‌ది అన్నారు. 2014 కంటే ముందు వేల ఎకరాల్లో సాగు ఉండేదని, ప్రస్తుతం గజ్వేల్ ఎమ్మెల్యేగా సిఎం కెసిఆర్ వచ్చాక వ్యవసాయ రంగంలో సాగు లక్షల ఎకరాలకు పెరిగిందన్నారు. ఒకవైపు మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ లాంటి భారీ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి కరువు నేలను పచ్చని పసిడి పంటల నేలగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌ది కాదా అన్నారు. మండుటెండల్లో సైతం చెరువులు, వాగులు నిండి మత్తల్లు దూకుతున్నాయని, తెలంగాణలో వ్యవసాయాన్ని బంగారం చేసిన ఘనత సిఎం కెసిఆర్‌ది అన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు విజ్ఞతతో ఆలోచించి సిఎం కెసిఆర్ ఏకగ్రీవంకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జేజల వెంకటేష్‌గౌడ్, మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ, సూపర్‌వైజర్ మహిపాల్, ఏఓ నాగరాజు, డైరెక్టర్లు భాస్కర్‌రెడ్డి, యాదగిరి, రూబెన్, బాలకిషన్, అత్తెల్లి రవి, నర్సింలు, బాబుయాదవ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవ తీర్మాణ పత్రాన్ని చూపుతున్న ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్

హుస్నాబాద్ పట్టణంలో బైక్‌ర్యాలీ దృశ్యం

బిజెపిలో చేరిన కర్ణకంటి మంజులక్క

హుస్నాబాద్,సెప్టెంబర్15,పభాతవార్త : పలు స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇక్కడి ప్రజలకు అండగా నిలుస్తున్న సామాజికసేవకురాలు కర్ణకంటి మంజులారెడ్డి అలియాస్ మంజు లక్కకు కార్యకర్తలు బైక్‌ర్యాలీ ద్వార ఘన స్వాగతం పలికారు. ఇటీవల మంజులక్క బిజెపి పార్టీలో రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డి సమక్షంలో చేరడంతో శుక్రవవారం హుస్నాబాద్‌కు చేరుకున్న మంజులా రెడ్డిని మండలంఓని బంజేరుపల్ల స్టేజివద్ద కార్యకర్తలు స్వాగతం పలికి బైక్‌ర్యాలీ ద్వార హుస్నాబాద్ పట్టణానికి చేరుకుని అంబేద్కర్ విగ్రహానిఇకిఇ పూలమాలలు వేఏసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బజెపి రాష్ట్రనాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, బొమ్మ శ్రీరాంచక్రవర్తి, లక్కిరెడ్డి తిరుమల, నాగిరెడ్డి విజయ్‌పాల్‌రెడ్డి, బొఇ్పశెట్టి భీమేశ్వర్, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

సదాశివపేట, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: గౌడ సంఘం అభ్యున్నతికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన పెద్ద గౌడను సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ సూచించారు. శుక్రవారం పెద్ద గౌడను మాజీ ఎమ్మెల్యే శాలువా, పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు చింత సాయికుమార్, గౌడ సంఘం జిల్లా నాయకులు నాగరాజ్ గౌడ్, కోవూరి రాఘు గౌడ్, నల్ల కాశిగౌడ్, ఎం కిరణ్‌రెడ్డి, రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

సాయినగర్‌లో త్వరలోనే సిసి రోడ్డు వేయిస్తా

-కాలనీ వాసులకు కార్పోరేటర్ పుష్పనగేశ్

సాయినగర్ కాలనీ వాసులతో సమావేశమైన కార్పోరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపుం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ బస్సు డిపో రోడ్డు నంబర్ 5లో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ సూచించారు. శుక్రవారం కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీ వాసులను అడిగి కార్పోరేటర్ తెలుసుకున్నారు. రోడ్డు నెంబర్ 5లో ఉన్న హైటెన్షన్ వైర్ చిన్న పాటి వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు కల్గుతున్నాయని కాలనీ వాసులు పేర్కొన్నారు. వారం రోజుల్లో కాలనీలో సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూర చేయించి రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ ప్రభు, కాలనీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, నారాయణ, అప్పల భాస్కర్, వెంకటేష్, ప్రీతి గౌడ్, యాదిరెడ్డి, నాగిరెడ్డి, వీరంజనేయులు, విష్ణు, రమేష్ పాల్గొన్నారు.

మండప నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

వినాయక మండపాల నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎస్ఐ నారాయణగౌడ్

చిన్నశంకరంపేట,సెప్టెంబరు 15,ప్రభాతవార్త: వినాయక చవితిని పురస్కరించుకొని ఈ నెల 18వ తేది నుంచి వినాయక విగ్రహాలను ప్రతిష్టించే గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధలను పాటించాలని తహసీల్దార్ చంద్రశేఖర్,ఎస్ఐ నారాయణగౌడ్‌లు సూచించారు. శుక్రవారం వినాయక మండపాల నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. గణేష్ విగ్రహ ఏర్పాటు కోసం ప్రజల నుంచి బలవంతంగా డబ్బులను వసూలు చేయకూడదని, మండపాల వద్ద డిజేలు పెట్టకూడదని, ప్రజలకు అసౌకర్యం కల్పించకూడదన్నారు. విద్యుత్తు శాఖ వారికి విద్యుత్తు సౌకర్యం కోసం డీడీలను సమర్పించాలన్నారు. మండపాలను ఏర్పాటు చేయాలంటే పోలీసు శాఖ వెబ్‌సైట్‌లో దరఖాస్తులను సమర్పించాలని అనుమతులు అందిన తరువాతనే ఏర్పాటు చేయాలని ఎస్ఐ నారాయణ తెలిపారు. నిబంధనలకు విరుద్దంగా ఏర్పాటు చేస్తే నిర్వాహకులపై చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు.

చికిత్స పొందుతూ మతిస్థిమితంలేని మహిళ మృతి

పాపన్నపేట, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: మతిస్థిమితం లేని మహిళ పురుగుల మందు సేవించి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చికోడ్‌లో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్ఐ మహిపాల్‌రెడ్డి కథనం ప్రకారం... గ్రామానికి చెందిన మన్నె లక్ష్మీ (55) భర్త నారాయణ గత రెండు సంవత్సరాల క్రితం కానరాని లోకాలకు చేరిపోయాడన్నారు. భర్త దూరం కావడంతో మనోవేదనకు లోనైన లక్ష్మీ మానసికంగా దెబ్బతింటూ మతిస్థిమితం కోల్పోయిందన్నారు. గురూరం సాయంత్రం మండల కేంద్రమైన పాపన్నపేట చౌరస్తా వద్దకు చేరుకుని పురుగుల మందును సేవించి ఆపస్మారక స్థితిలో పడి ఉండగా స్థానిక ఆటో డ్రైవర్లు గమనించి పోలీసులకు సమాచారం అందించగా లక్ష్మిని 108 వాహనంలో మెడక్ ఏరియా ఆసుపత్రికి తరలించారన్నారు. ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ శుక్రవారం సాయంత్రం తిరిగిరాని లోకాలకు చేరిపోయిందన్నారు. మృతురాలి కుమార్తె నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహిపాల్‌రెడ్డి వివరించారు.

అధునిక సమాజ నిర్మాణంలో ఇంజనీర్స్ పాత్ర గొప్పది

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విద్యుత్ ఎస్ఈ కార్యాలయంలో శుక్రవారం ఇంజనీర్స్ డే వేడుకలను బ్రహ్మకుమారీస్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ జిల్లా ఇంచార్జి ఎస్ఈ మహేష్‌కుమార్‌తో పాటు ఇంజనీర్ల రామకృష్ణ, ప్రియాంక, చిన్న, జ్యోతి, ప్రీతి, విజయలను బ్రహ్మకుమారీస్ అధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అధునిక సమాజ నిర్మాణంలో ఇంజనీర్స్ పాత్ర చాల గొప్పదన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీ స్వప్న, ఓంకారం, వెంకటేశం, పద్మ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ చైర్మన్‌కప్ టోర్నీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న దృశ్యం

ఏవిఎన్ఎల్ స్పోర్ట్స్ చైర్మన్ కప్ టోర్నమెంట్ ప్రారంభం

-ఆరంభలో అలరించిన సాంస్కృతి కార్యక్రమాలు

కంది, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: ఏవిఎన్ఎల్ స్పోర్ట్స్ చైర్మన్ కప్ టోర్నమెంట్‌ను శరత్ స్టేడియంలో (ఓఎఫ్ఎంకే ఎస్టేల్ మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ యూనిట్)లో శుక్రవారం అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. టోర్నమెంట్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి సంజద్ ద్వివేది, రష్మీ ద్వివేదిలు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో కె సుధాకర్, హేమలత, ఓఎఫ్ఎంకే అధ్యక్షురాలు, అనుబంధ సంస్థల అధికారులు, సభ్యులు, ఇంట్రా యూనిట్ కర్మాగారాల క్రీడాకారులు టోర్నమెంట్ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఓఎఫ్ యంకె జనరల్ మేనేజర్ సాధర స్వాగత ప్రసంగంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. టోర్నమెంట్‌ను పురస్కరించుకుని వాలీబాల్ క్రీడను ఆరంభించారు.

ముగిసిన పాఠశాల క్రీడోత్సవాలు..బహుమతుల ప్రదానం

చౌటకూరు, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: మండలంలో గత రెండు రోజుల నుంచి కొనసాగుతున్న 67వ పాఠశాల గేమ్స్ ఫెడరేషన్ క్రీడోత్సవాలు శుక్రవారంతో ఘనంగా ముగిసాయి. క్రీడోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఎంపిపి ఉపాధ్యక్షులు గాజుల వీరేందర్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు. ఆయా గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యను అందుకుంటున్న 14, 17 సంవత్సరాల లోపు బాల, బాలికలకు ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడలు నిర్వహించిన విషయం పాఠకులకు విధితమే. క్రీడలతో కలిగే ప్రయోజనాలపై వివరించారు. కార్యక్రమంలో చౌటకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ, పిఆర్‌టియు మండల అధ్యక్షులు సి మోహన్‌రెడ్డి, పీఈటిలు భద్రప్ప, కృష్ణ, మధులత, ఉపాధ్యాయులు, సిబ్బంది మోహన్‌రెడ్డి, ప్రకాశ్, భాస్కర్, రవీందర్, రమాదేవి, లలితదేవి, అనిత, ఝాన్సీ, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండు మధ్యం దుకాణాలపై కేసు నమోదు

పాపన్నపేట, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: మండలంలోని రెండు వైన్ షాపులపై కేసులు నమోదు చేసిన సంఘటన ఏడుపాలయ కమాన్ వద్ద గల రెండు మధ్యం దుకాణాల్లో చోటు చేసుకుంది. డిటిఎఫ్ ఎన్స్‌పెక్టర్ నరేందర్ కథనం ప్రకారం... ఏడఉపాలయ కమాన్, చిత్రియాల్ వైన్ షాప్‌లలో కల్తీ మధ్యం అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో అధికారులు బుధవారం రాత్రి డిటిఎఫ్ ఇన్స్‌పెక్టర్ తన సిబ్బందితో మధ్యం దుకాణాల్లో అమ్మకానికి సిద్దంగా ఉన్న మద్యం బాటిళ్లను సేకరించారు. రెండు మధ్యం దుకాణాలపై డైల్యూషన్ కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. గతంలో సైతం రెండు వైన్స్‌లపై ఇలాంటి కేసులు నమోదు అయినట్లు గుర్తు చేశారు.

అవాంతరాల మధ్య విధుల్లో చేరిన ట్రైడెంట్ కార్మికులు

జహీరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలోని ట్రైడెంట్ చక్కర కర్మాగారంలో విధులు నిర్వహించే కార్మికులు శుక్రవారం పలు అవాంతరాల మధ్య విధుల్లో చేరారు. కర్మాగార యాజమాన్యం ప్రకటన మేరకు కార్మికులు శుక్రవారం విధుల్లో చేరేందుకు కర్మాగారానికి చేరుకోగా కర్మాగారాన్ని లీజుకు తీసుకున్న వినోద్‌బేడి అక్కడికి చేరుకుని కార్మికులను విధుల్లో చేరేందుకు అవకాశం కల్పించకుండా అడ్డుకున్నారు. తాము కర్మాగారాన్ని లీజుకు తీసుకున్నాని, తమ అగ్రిమెంట్ విషయాలు పూర్తి కాకుండానే మీరు విధుల్లో ఎలా చేరుతారని ప్రశ్నించడంతో కార్మికులు షాక్‌కు గురై ఆవేదన చెందారు. లీజుకు తీసుకున్న వవినోద్ బేడి కర్మాగార యాజమాన్యంతో మాట్లాడి సాయంత్రం కార్మికులను విధుల్లో చేరేందుకు అనుమతి కల్పించారు. విధుల్లో చేరిన కార్మికులు హాజరు రిజిష్టారులో సంతకాలు చేశారు. ఏదేమూన లాకౌట్ అయిన కర్మాగారం తిరిగి ప్రారంభం అయ్యే అవకాశాలు కానరావడంతో కర్మాగారం పరిధిలోని చెరుకు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమకు రావాల్సిన చెరుకు బిల్లులను సైతం యాజమాన్యం పేర్కనట్లుగా అందచేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

-బిఎంఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీశైలం

గజ్వేల్, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ పరిశ్రమ ఆవరణలో ఈనెల 17న జరిగే విశ్వకర్మ జయంతిని జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలని రాణే పరిశ్రమ బిఎంఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.శ్రీశైలం, వర్కింగ్ ప్రెసిడెంట్ సల్ల శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. శుక్రవారం రాణే పరిశ్రమ వద్ద విలేకరులతో మాట్లాడుతూ పనిముట్ల సృష్టికర్త విశ్వకర్మ అని, భారతదేశంలో ఏ కులానికి ఏ పనిముట్లు ఉండాలో కనుగొన్న గొప్ప ఇంజనీర్ విశ్వకర్మ అన్నారు. దేశంలో ఉన్న ప్రజలందరూ విశ్వకర్మ జయంతిని ఘనంగా జరుపుకోవాలన్నారు. సెప్టెంబర్ 17ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాష్ట్ర పండుగగా జరుపుకోవాలని జిఒ జారీ చేసిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా విశ్వకర్మ జయంతిని అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. నరేంద్రమోడి దేశంలో చేతివృత్తుల సమాజం కోసం స్వతంత్ర దినోత్సవం ఆగస్తు 15న ఎర్రకోట నుండి విశ్వకర్మ కౌసల్య యోజన పథకాన్ని ప్రకటించి ఈ పథకం ద్వారా 13వేల కోట్ల రూపాయలతో 18 రకాల చేతివృత్తుల వారికి లబ్ధి జరిగే విధంగా సెప్టెంబర్ 17న ఈ పథకాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. బిఎంఎస్ నాయకులు బి.రాములు, టి.శ్రీనివాసచారి పాల్గొన్నారు.

నిత్యం యోగ ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

సుడా డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త : ప్రతి నిత్యం యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని సుడా డైరెక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. వ్యాస మహర్షి యోగ సొసైటీ 14వ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేటలో వ్యాస మహర్షి యోగా కేంద్రంలో శుక్రవారంనిర్వహించిన వ్యాస మహర్షి యోగ సొసైటీ 14వ వార్షికోత్సవ వేడుకలలో అయన పాల్గొని మాట్లాడారు. యేడాది పొడవును యోగా చేయడం ద్వారా ఆరోగ్యం సిద్దిస్తుందని స్వచ్ఛ, ఆరోగ్య సిద్దిపేట సాధించడంలో వ్యాస మహర్షి యోగ సొసైటీ చేస్తునన కృషి అభినందనీయమన్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు సహకారంతో సిద్దిపేట పట్టణంలోని ప్రతి వార్డులో నిత్య యోగ సాధనకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ, ఆరోగ్య సిద్దిపేటలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కొమురవెల్లి అంజయ్య, వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలరు సద్ది నాగరాజురెడ్డి, యోగ గురువులు తోట సతీష్ సంధ్య, చిప్ప ప్రభాకర్, సంతోషిమాత దేవాలయ చైర్మన్ మాంకాల నవీన్‌కుమార్, శ్రీనివాస్, బస్వరాజ్‌కుమార్, సాయి, లింగమూర్తి,సురేష్ పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన సత్వార్ నాయకులు

జహీరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త: మండలంలోని సత్వార్ గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర